# నాయిన రాడా...

**చిలుకూరి దేవపుత్ర**



**''నువ్వు బాగా సదువుకుంటే టీచరు అయితావు అన్నేడు మా! సైన్సు అయ్యవారు నన్ని'' అంది వరాలు- స్కూలు నించీ వస్తూనే పుస్తకాల సంచిని గూట్లో పెడుతూ.**

'రంగమ్మ పరధ్యానంగా చేటలోని నూకల్లో ఉన్న రాళ్ళనీ, మట్టి బెడ్డల్నీ ఏరుతూ ఉంది. ఉలుకూ పలుకూ లేక పోయేసరికి, ఒకసారి తల్లివైపు చూసి, ఆమె పక్కనే కూర్చుని గడ్డం పట్టుకుని తనవైపు తిప్పుకుంటూ ఆమాటే చెప్పిందా పిల్ల.

''ఆ... సర్లేయే, ఈడ కతికేకి లేదు మనకి- టీశరు ఎట్లయితావే? పూట పూటకీ నీకీ, నీ తమ్మునికీ, ఆ ముసిలోల్లిద్దరికీ కడుపులు నింపేదెట్లరా బగమంతుడా! అంటానని నేను సస్తా ఉంటే నీ దొకటి. మీ నాయన జూస్తే రెండు రోజులాయే ఊరు ఇడిసి. యాడ ఉండాడో ఏమో, ఎప్పుడొస్తాడో ఏమో ఆ మగన్నబావుడు.'' అంది రంగమ్మ నూకల్లోని రాళ్లను ఏరి పారేస్తూనే.

''అది కాదు మా! నన్ని సదివించేకి మీరు ఏమంత కష్టపడే పనిలేదంట, ఇప్పుడూ... ఈ పదో తరగతి నేను మంచి మార్కులతో పాసయితాను కదా! ఆ తరువాత అనంతపురం హాస్టల్లో ఉండి ఇంటర్ చదువుకునేదంట. నాకి స్కాలర్ షిప్పు కూడా ఇస్తారంట!

ఆ ఊర్లోనే మా అయ్యవారి స్నేహితుడు ప్రవేటు చెప్తాడంట. నా కయితే ఊరికేనంట. నేను కొంచెం కష్టపడి చదివితే చాలంట, తెలివైన దాన్ని కాబట్టి ఇంటర్‌లో కూడా మంచి మార్కులే వస్తాయంట. ఆ తర్వాత టీచర్ ట్రెనింగ్‌లో చేరేదానికి 'డైట్' అనే పరీక్షపెడతారంట, దాంట్లో మంచి ర్యాంకు వస్తాది కాబట్టీ, బుక్కపట్నంలో టీచర్ ట్రెయినింగ్‌కి చేరేదంట. అదీ అయిపోతానే టీచరు ఉద్యోగాలకి 'డీఎస్సీ' అనే పరీక్ష పెడతారంట. అందులో నాకి గ్యారెంటీ గా టీచరు ఉద్యోగం వస్తాదంట...'' అంటూ ఏకబిగిన ఉత్సాహంగా చెప్పుకుపోతూ ఉంది వరాలు.

చేస్తున్న పని మానుకుని, నోరుతెరుచుకొని చూస్తూ కూతురి మాటలు వింటూ ఉంది రంగమ్మ.

వరాలు అక్కడితో మాట్లాడ్డం మానుకోలేదు.''అది కాదు మా! మనూర్లో కురువోళ్ల అలివేలమ్మ ఉండ్లా... కురువ పక్కీరప్ప బిడ్డ మా! ఆయమ్మ కూడా నేను చెప్పినట్లనే టీచరు ట్రెయినింగు పాసయి, మొన్న 'డీఎస్సీ' పరీక్షలు రాసి, మంచి ర్యాంకు తెచ్చుకొని టీచరు అయింది... ఇప్పుడు బెళుగుప్పలో ఉద్యోగం చేస్తా ఉంది. అమా! మా! నేను గీన టీచరు అయితే మన కష్టాలన్నీ తీరతాయి. నాయిన మన చేని మీద చేసిన అప్పులన్నీ తీరిపోతాయి. అంతేకాదు మా! నా పెండ్లి కూడా నాయనకి పెద్ద సమస్య కాదు...''

ఆ పిల్ల మాట్లేడేటప్పుడు కండ్లల్లో మెరుపునీ, మొగంలో వెలిగే ఆనందాన్నీ చెడిపేయడం ఇష్టంలేక ''సర్లేయే, నీరాతలో అదే ఉంటే అట్లే జరుగుతాదిలే. టీశరు అయితావులే'' అంది.

అక్కడినుంచి పరుగులుతీస్తూ బయటికి వెళ్లిపోయింది వరాలు. ఇంటికి ఆనుకుని ఉండే పశువుల కొట్టంలో కూచుని ఉన్న అవ్వ తాతలకి అదే విషయాన్ని వరాలు చెప్తా ఉండేది రంగమ్మకి వినబడుతూ ఉంది. మామూలుగా ఎప్పుడన్నా అయితే నవ్వుకొనేది, ఇప్పుడామె నవ్వుని మరచిపోయి చాలా కాలమైంది. రంగమ్మ తలలో ఇప్పుడు, రెండు దిగుళ్లు గూడుకట్టుకుని ఉన్నాయి. 'ఒకటి మొగుడు ఏమైనాడా' అనీ, ఇంకొకటి 'పూట పూటకీ ఎసట్లోకి నూకలు ఏడనించీ తేవల్లా? అనీ...

ఆరేండ్ల కిందట తమకు ఉన్న పన్నెండెకరాల మెట్ట పొలంలో వానలు సకాలంలో కురవడం వల్ల వేరుశనగ పిచ్చికాత కాసింది. ఆ దెబ్బతో వాళ్లకున్న అప్పులన్నీ తీరిపోయినాయి. అంతదాకా ఉన్న కొట్టాన్ని పీకేసి దాని స్థానంలో మూడు గదులున్న చిన్న ఇల్లు కట్టుకు

న్నారు. రంగమ్మ మెడలోకి మామిడిపిందెల నెక్లెసు కూడా చేయించినాడు తిప్పన్న.

అదేమి కర్మోగానీ, మరుసటి ఏటినుంచీ వానలు ఎగబెట్టేసినాయి. తీవ్రమైన కరువు అనంతపురం జిల్లానంతా చుట్టుముట్టింది. ఇంటికైతే అమ్మలేదు కానీ ఆయకం పెట్టినాడు తిప్పన్న. రంగమ్మ మెడలోని నెక్లెసుని కూడా కరువే మాయం చేసింది. బ్యాంకు ఇచ్చిన అప్పు చాలక అందిన చోటల్లా అప్పులు చేసినాడు తిప్పన్న. దుడ్లన్నీ నేలపాలయి పోయినాయి.

మొన్నటికి మొన్న అందరి ఆశలూ చిగురించేటట్టు చెప్పుకోదగ్గవానలే కురిసినాయి. ఊర్లో రైతులందరి మాదిరిగానే తిప్పన్న తిరిగీ అప్పు చేసినాడు. వేరుశనగ విత్తనాల్ని భూమిలో పోసి వచ్చినాడు. మొక్కలు పూతకొచ్చేదశనుంచీ ఒక్క చుక్క వానలేదు. పైరు వాడిపోతా ఉంటే తిప్పన్న మొగం చూడాలంటేనే భయంగా ఉంది రంగమ్మకి.

సుమారుపాటి కూలి జనం, సన్నకారు రైతులు ఊరు విడిచి పక్కరాష్ట్రంలోని చెళ్లికెరకో, బళ్లారికో వలసలు పోయినారు- కూలీ నాలీ పనులు చేసుకొనేకి.

'ఇంక మనం బతికే పనిలేదు- వానలు జూస్తే ఇట్ల అగ్గిబడిపాయే ఏం జేసిదిరా బగమంతుడా!' అంటూ తిప్పన్న సణుగుతూ ఉండేది చాలాసార్లు గమనించింది రంగమ్మ.

ఒక పక్క బ్యాంకు వాళ్లు కంతు డబ్బు కట్టలేదనీ, మరొకపక్క అప్పుల వాళ్లు వడ్డీతో పాటు తీర్చమని గొంతు మీదకి వచ్చి కూర్చున్నారు. వాళ్ల ఈటెల లాంటి మాటల్ని ఓపిగ్గానే భరించాడు తిప్పన్న- అంతే.... ఉన్నట్టుండి రెండు రోజుల కిందట అనంతపురంలో కొంచెం పని ఉందని చెప్పి వెళ్లిపోయినాడు.

''ఏంపని'? అని అడిగేంత ధైర్యం లేదు రంగమ్మకి...

''మా! నాయిన ఎప్పుడొస్తాడు?'' అంటూ బయటినుంచి వచ్చింది వరాలు.

'' ఏమోనే, నాకెట్ల తెలుస్తాది... ఆడ ఏం జేసేకి పోయినాడో, ఏం పనిబడి నిలిచి పోయినాడో... అన్నీ నాకి చెప్పి పోతాడేమ్మా మీ నాయిన!'' అంది ఆమె యధారు నిండిన గొంతుతో.

*** ***

''తిప్పగాడు లేడేమ్మా!'' అంటూ బయటి నుంచీ ఎవరో అడుగుతున్నారు. అట్లా అడిగేది ఒక్క అప్పులవాళ్లు మాత్రమేనని రంగమ్మకి తెలుసు. అదురుతున్న గుండెలతో బయటికి వచ్చిందామె.

ఎదురుగా ఈశ్వరప్ప, అతని తమ్ముళ్ళు ఇద్దరూ నిలబడి ఉన్నారు. నాలుగేళ్ల కిందట ఈశ్వరప్ప దగ్గర అయిదువేల రూపాయలు అప్పుజేసినాడు తిప్పన్న. నోటుకూడా రాసి ఇచ్చినాడు. మూడు నెలలుగా అతను వడ్డీదుడ్లు కట్టలేదు. దాంతో నెలరోజులనుంచీ తమ బాకీ పూర్తిగా తీర్చేయమని వత్తిడి ఎక్కువ చేస్తున్నాడు ఈశ్వరప్ప.

'నాలుగు రోజుల్లో నీ బాకీ వడ్డీతోపాటే తీర్చేస్తాను పో అన్నా!' అని చెప్పి పంపినాడు తిప్పన్న- వారం కిందట వచ్చినప్పుడు. ఆ మాట ఒక్క ఈశ్వరప్పకేనేమీ, ఎగవగేరి కుళ్లాయప్పకీ, కట్టమింద నర్సిమ్మప్పకీ, కమ్మోళ్ల రామప్పకీ, ఇంకా చానామందికి చెప్పినాడు. ఆ విషయం రంగమ్మకి మాత్రం తెలుసు.

''అన్ని దుడ్లు ఏడనుంచీ తెస్తావు- నాలుగు దినాల్లో'' అంటూ రంగమ్మ నిలేసింది తిప్పన్నని.

''నీకేల? నోరుమూసికోని పడి ఉండు... నువ్వేమన్నా ఒక్క పైసా యాడినుంచన్న తెచ్చేదానివా, పెట్టేదానివా?'' అంటూ ఖయ్ మంటూ ఒంటికాలిమీద లేచాడు తిప్పన్న, రంగమ్మ మీదకి.

కండ్లల్లో నీళ్లు నింపుకుని, ఏం మాట్లాడలేక పోయింది రంగమ్మ.

నాలుగు దినాలు గడవనే గడిచాయి....

తిప్పన్న మాత్రం మెల్లగా అనంతపురానికి జారుకున్నాడు.

రెండు రోజులనుంచీ నిర్వాకం లేకుండా బాకీల వాళ్లు ఇంటిచుట్టూ తిరుగుతూ ఉన్నారు. తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిపోతూ ఉన్నారు.

' ఏమ్మా! నీ మొగుడు నాకే గిన పుట్టినాడా... దొంగనా కొడుకు' అని ఒకరంటే...

'బాకీలు ఎగ్గొట్టేకి సిగ్గులేదా... కనబడనీ... వాన్ని చెప్పుతెగేదట్ల కొడతాను.' అని మరొకరు..

'ఇట్ల సిగ్గు శరమూలేని లం...కొడుకు బతక్కూడదు- పురుగుల మందు అట్లాది తాగి సావల్లే!' అంటూ మరొకరు...

ఎన్నెన్ని అనిపించుకోవాలో అన్నీ అనిపించు


భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)

జనరల్ మేనేజర్ టెలికాం, పశ్చిమగోదావరి జిల్లా వారి కార్యాలయం, ఏలూరు-534050

సరికొత్త ఐ.టి. కార్డు - మీకోసం

★ గతంలోవలె కాక, కార్డుమీద ఉన్నతేదీ లోపల మీరు ఏక్టివేట్ చేస్తేచాలు.

★ మీరు ఏక్టివేట్ చేసిన తేదీ నుంచి వ్యవధి వర్తిస్తుంది.

★ రూ. 108/-, రూ. 216/-ల కార్డులకు రెండు నెలలు
రూ. 540/- కార్డుకు మూడు నెలలు
రూ. 1,040/-, రూ. 5,400/- కార్డులకు ఆరునెలలు వ్యవధి

★ 160912 డయలుచేసి కార్డు మీద ఉన్న మీ సీక్రెట్ నెంబరు డయలు చేయండి. బీప్ శబ్దం వస్తుంది. ఇప్పుడు మీ కార్డు యాక్టివేట్ అయింది.

★ కాల్ చేయుటకు 160212 డయలు చేయండి. తదుపరి సూచన విన్న తరువాత కార్డుమీద మీ సీక్రెట్ నెంబర్ డయలు చేయండి. సూచన విన్నతరువాత ఎస్‌టిడి కోడ్‌తో సహా మీకు కావలసిన నెంబరు డయలు చేయండి.

ఐ.టి. కార్డులను ఉపయోగించు కోవడానికి మీ ఫోన్ స్పీడ్ డయలింగ్‌లో ఉండాలి.

ఎల్.అనంతరామ్
జనరల్ మేనేజర్
భారత సంచార్ నిగమ్ లిమిటెడ్,
పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు.

బి.ఎస్.ఎన్.ఎల్. సేవలకు సంబంధించిన సమాచారమునకు టోల్ ఫ్రీ నెంబరు 1991 డయల్ చేయండి (ఉదయం గం. 8 నుండి రాత్రి గం. 8 వరకు)

CellOne | BOne | WEBFONE | SANCHARNET | BSNL | itc | excel | CallNow



కుంటూ వుంది రంగమ్మ.

అందుకే ఈశ్వరప్పని చూస్తూనే టక్కున తల దించేసుకుంది...

'నా మొగుడు ఇంగా రాలేదు గొంచికాడా!'' అంది మెల్లగా...

''ఇంగేమొస్తాడూ... బాకీ ఎగ్గొట్టేదానికే ఈ ఎత్తులన్నీ.'' అంటూ తిట్లదండకం మొదలు పెట్టినాడు ఈశ్వరప్ప. 'తానా' అని అన్నయ్య అంటే 'తందానా' అంటూ అతని తమ్ముల్లు ఇద్దరూ చెరొక పక్కా తిట్టనారంభించారు.

అంతదాకా తల్లివెనకాలే ఉన్న వరాలుకు కోపం, రోషం వచ్చేసినాయి.

''ఏంటికి మా నాయిన్ని అట్ల తిడతా ఉండారు? అనంతపురం నించి దుడ్లు తెస్తాడు... అప్పుడు ఇస్తాం పోంర్రి'' అంటూ గట్టిగా అరిచేసింది.

ఈశ్వరప్పకి అరికాలినుంచీ మండుకొచ్చింది. ''ఇది భూమికి జానెడు లేదు... ఎట్ల మాట్లాడ్తా ఉందిరా- అంతరోషగత్తె అయితే పారేయ్యల్ల మా దుడ్లు, అనంతపురం నుంచీ వీళ్ల 'అప్ప' తెస్తాడంట 'లిబ్బి' అంటూ రేగినాడు.

''నోర్మూసుకోని ఇంట్లోకి పో!'' అంటూ వరాలు వీపుమీద ఒక దెబ్బ వేసింది రంగమ్మ.

ఏడుస్తూ ఇంట్లోకి ఉరికెత్తిందా పిల్ల.

విసుగొచ్చేదాకా తిట్టీ తిట్టీ వెళ్లిపోయారు ఈశ్వరప్ప వాళ్లు.

*** ***

పొద్దున తొమ్మిది గంటలకు స్కూలు ఆవరణ లోకి అడుగుపెట్టింది వరాలు. తన కళ్లు అనసూయ కోసం వెదకసాగాయి. వరాలుకూ, అనసూయకీ ఉన్న స్నేహం ఇప్పటిది కాదు, ఒకటో తరగతి నుంచీ పదో తరగతి వరకూ కలిసి చదువుకున్న బంధం వాళ్ళిద్దరిదీ. క్లాసులో ఫస్టుమార్కులు ఎప్పుడూ వాళ్లిద్దరివే.

క్లాసురూంలోకి వెళ్లింది వరాలు. అక్కడకూడా లేదు అనసూయ.

అప్పటికే వచ్చిన మగపిల్లలు అల్లరిచేస్తూ ఉన్నారు. ఉన్న నలుగురు ఆడపిల్లలు ఏదో మాట్లాడుకుంటూ ఉన్నారు.

ముందు బెంచీలో పుస్తకాలు పెట్టేసి కూర్చుంది వరాలు.

''ఇద్దోనమ్మా వరాలు! మీ ఫ్రెండ్ అనసూయ వాళ్ల నాయిన పురుగుల మందు తాగిసచ్చి పోయి నాడు'' అని చెప్పాడు హనుమంతు- వాకిట్లోనించే.

దిమ్మెరపోయి చూసింది వరాలు.

అందాకా అల్లరి చేస్తున్న పిల్లలంతా ఒక్కసారిగా గమ్మున అయిపోయి తలలు తిప్పి చూశారు.

''ఏందప్పా! నువ్వు చెప్తా ఉండేది? అంది వరాలు.

'హనుమంతు తిరిగీ అదే విషయాన్ని చెప్పి'

''వాళ్లింటికాడే కదా మా ఇల్లు- మీ అందరికీ చెప్పే దానికే వస్తిని.'' అని చెప్పేసి వెళ్లిపోయి నాడు ఆ పిల్లోడు.

వరాలుతోపాటు వాళ్ల క్లాసు పిల్లలందరూ అయి దు నిమిషాల్లోఅనసూయ ఇంటి వద్దకు చేరుకున్నా రు.

ఇంటిబయట గుంపులుగుంపులుగా జనం...

అప్పటికే అక్కడికి పోలీసులు కూడా వచ్చి ఉన్నారు... వసారాలో శవం ఉంది...

అనసూయ వాళ్లమ్మ ఏడుపును అదుపు చేసేం దుకు ఎవరికీ చేత కావడంలేదు.

శవం అయిపోయిన తండ్రిమొగంలోకే చూస్తూ ఏడుస్తూ ఉన్న అనసూయని చూసేటప్పటికీ ఏడుపు ఆగలేదు వరాలుకు. స్నేహితురాలి పక్కనే కూర్చుని ఆమె తలని తన ఎదకి ఆనించుకుని, ఓదా రుస్తూ ఉండిపోయింది వరాలు.

అప్పులవాళ్లపోరు పడలేకే అనసూయ తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు ఏడుపు ల్లోనే అంటున్న మాటల్ని బట్టి తెలుసుకుంది వరాలు.

అరగంట తర్వాత శవాన్ని పోస్టుమార్టం చేసేం దుకు పోలీసులు పట్నంలోని ఆస్పత్రికి జీపులో తీసుకుపోయారు.

బంధువులతో పాటూ అనసూయకూడా పట్నాని కి వెళ్లింది.

తక్కిన పిల్లలందరితోనూ స్కూలుకు చేరుకుంది వరాలు.

*** ***

వరాలు క్లాసురూంలోకి అడుగుపెట్టేటప్పటికి తెలుగు అయ్యవారు నారాయణ వాకిట్లోనే నిలుచు ని, లెక్కల అయ్యవారు శంకరతో ఏదో మాట్లాడు తూ ఉన్నాడు.

వెళ్లి తన చోటులో కూర్చుంది వరాలు. పది నిమి షాల్లో పిల్లలంతా వచ్చేశారు. అందరి మొహాల్లో నూ విషాదఛాయలు అలుముకుని ఉన్నాయి.

నారాయణ మాట్లాడుతున్నది ఆత్మహత్యల విషయమే అవడంతో పిల్లలంతా అప్రయత్నం గానే వినసాగారు.

'అనసూయవాళ్ల నాన్నకూడా ఆత్మహత్య చేసు కోడానికి అప్పులే కారణం కదసార్! నిజానికి ప్రతి రోజూ పేపర్లో ఇట్లాంటి వార్తలు చూస్తున్నప్పుడల్లా 'ఎప్పుడు దీనికి ఫుల్‌స్టాప్ పడుతుందా? అనిపిస్తుం ది. అసలు దీనికి ఎవర్ని కారణంగా చూపించాల సార్!' అన్నాడు శంకర. నారాయణ అయ్యవారు ప్రతి విషయాన్నీ హేతు బద్ధంగా మాట్లాడుతాడనీ, ప్రతి సందేహాన్నీ కచ్చితంగా నివృత్తి చేస్తాడని ఆ స్కూల్లో అయ్యవార్ల అందరి నమ్మకం.

''ప్రభుత్వాన్నే కారణంగా చూపించాల శంకరా! మనకు స్వాతంత్రం వచ్చి ఏభై ఆరేళ్ల అయినా ఈ రోజుకీ మన జిల్లా రైతాంగానికి మన ప్రభుత్వం సేద్యపు నీరు అందించలేకపోయింది. విస్తీర్ణంలో ఉభయగోదావరి జిల్లాలకంటే పెద్దదయిన మన జిల్లాలోని వ్యవసాయమంతా ఎక్కువగా వర్షమ్మీ దనే ఆధారపడుతూ ఉంది. మరొకటి ఏమిటంటే -

## రచనలు పంపాల్సిన చిరునామా

నవ్య వీక్లి,
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్,
రోడ్డు నెం. 8, బంజారాహిల్స్
హైదరాబాద్ - 500 034.

వేరు శనగ పండిస్తే ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి, గిట్టు బాటు ధర ప్రకటించింది ఒకప్పుడు. ఆ దెబ్బతో అనంతపురం జిల్లాలోని రైతులందరూ మెట్ట భూములలో సజ్జా, జొన్నా, కంది, అలసందా వంటి ఆహార పంటలు పండించడం మానుకుని, విపరీతంగా వేరుశనగపంట వేయడం ప్రారంభిం చారు.

ఈ జిల్లా మొత్తానికి ఏకైక వ్యాపారపంట అయింది వేరుశనగ... అయితే, కొత్తగా వచ్చిన ఆర్థిక విధానాల వల్ల సబ్సిడీలలో కోత విధించారు ప్రభుత్వంవారు. పైగా గిట్టుబాటు ధర అయినా ప్రకటించలేదు. ఇకపోతే పంటలకు వేసే పెట్టు బడులు చూస్తే ఈ పదేళ్లలో రెట్టింపు అయిపో యాయి.

1998 వరకూ ఈ జిల్లాలో ఒక్కరైతు ఆత్మహత్యకూడా లేదు. ఇప్పుడు 300కు దాటి పోయాయి...'' అంటూ నారాయణ అయ్యవారు చెప్పుకు పోతున్నాడు. ఆయన మాటల్లోని విషయ మంతా అర్థం కాకున్నా దాని 'సారం' మటుకూ కొంత అర్థమయింది పిల్లలకి.

వరాలుకు మాత్రం అప్పుల్లో కూరుకు పోతున్న తన తండ్రే గుర్తుకు వస్తున్నాడు.

'నాయనకూడా ఆత్మహత్య చేసుకుంటాడా?' ఈ ఆలోచనకు తట్టుకోలేకపోయిందా పిల్ల.

వరాలు కళ్లల్లో నీళ్లు నిండుకున్నాయి.

రెండు రోజుల తర్వాత స్కూలు వదుల్తూనే అనసూయ వాళ్లింటికి పోయింది వరాలు.

విషాదఛాయలు ఆ పిల్ల మొగంలో అట్లానే ఉన్నాయనిపించింది తనకి. చాలాసేపు అనసూయ తోనే మాట్లాడుతూ ఉండి పోయింది. తీరా తను ఇంటికి బయల్దేరుతూ ఉంటే- '' ఇంక నేను బడికి రానే వరాలూ! మా నాయిన ఉండి ఉంటే ఎట్లో ఒకట్ల చదువుకుంటా ఉంటిని'' అంటూ కండ్లల్లో నీళ్లు నింపుకుంది అనసూయ. వరాలుకు ఏడుపు వచ్చేసింది- ఆ మాట వింటూనే. ఇంక ఎక్కువ సేపు అక్కడ నిలబడలేక ఇంటికి దారితీసింది వరాలు.


అప్పటికే పొద్దుకుంకి ఉంది. అయితే చీకట్లు పూర్తిగా ముసురుకోలేదు. దారిపొడుగునా అనసూయ వరాలు కండ్లలో మెదలుతూ ఉంది. అనసూయ ఇంక స్కూలు మానుకుంటుంది. మరి తన పరిస్థితి ఏమిటి ... ఆ పిల్ల మనసులో ఎక్కడలేని నిరుత్సాహం దిగులూ ఆవరించాయి. ఇప్పుడు ఇంటికి పోయే లోపల నాయిన వచ్చి ఉంటే ఎంత బాగుంటాది... ఏమో వచ్చి ఉంటా డేమో! నాయినే గీన వచ్చి ఉంటేనా, ఇంక తన చదువుకి ఏ ఆటంకం ఉండదు. అదే అమ్మయితే అడ్డం మాట్లాడతా ఉంటాది.

*** ***

వరాలు ఇల్లు చేరుకుంటూనే బయటే అరుగుమీద కూర్చున్న తాతని అడిగింది.

''మా నాయిన వచ్చినాడా తాతా!'' అని.

''లేదు తల్లీ వాడేమయినాడో ఏమో, ఇన్ని దినాలు యాడ ఉండాడో, అదేనమ్మా! నా యదారంతానూ'' అన్న తాత మాటల్లో దిగులు



ఉంది, ఆందోళన ఉంది.

వరాలు భారంగా అడుగులు వేస్తూ ఇంట్లోకి పోయింది. తమ్ముడు గోడకి ఆనుకుని పలకలో ఏదో రాసుకుంటూ ఉన్నాడు. వాడిపుడు అయిదో తరగతి. వాడిపక్కనే కూర్చుని వక్కాకు నముల్తూ ఏదో ఆలోచిస్తూ ఉంది అవ్వ. నాయిన గురించేనా?

''అమ్మ ఏది అవ్వా!'' అడిగింది వరాలు.

''నీళ్లకి పోయిందమ్మా!'' అంది అవ్వ

పుస్తకాల సంచిని గూట్లోకి దురికేసి, బిరాబిరా బయటికి పోయింది ఆ పిల్ల. పక్క సందులోనే ఉంది బోరు బావి. అక్కడికిపోతూ ఉంటే, చంకలో నీళ్ల బిందె తో ఎదురయింది అమ్మ.

''దగ్గరికి పోతానే -'' అనసూయ ఇంక చదువు మానేస్తాదంట మా!'' అంది వరాలు- తల్లితోపాటూ అడుగులు వేస్తూ...

''అవునులేమ్మా! వాళ్ల నాయిన తీరిపోయి నాడు కదా! ఇంక యాడ సదువుకుంటాది పాపం.''

''అదేంది మా! వాళ్లమ్మ సదివియ్య వచ్చు కదా... దానికి సదువంటే ఎంతిష్టమోనే!''

''మనకి ఇట్టాలు దండిగా ఉంటాయే. మగదిక్కులేని సంసారాల్లో పిల్లోల్లకి సదువులు అంతో ఇంతోనన్నా అబ్బుతాయి. ఈ వానలు జూస్తే ఇట్ల అగ్గిపడి పాయే. ఈ వొరుపుకాలంలో పిల్లోల్లని బతికించుకొనేకి ఇన్ని నూకలు సంపా దించుకొనేకే కట్టమయిపోతా ఉండాది తల్లీ!'' అంది బరువుగా రంగమ్మ.

''నాయిన వస్తేగీన మన కష్టాలన్నీ గట్టెక్కు తాయి కదామా!'' అంది ఆశగా ఉత్సాహంతో వరాలు.

రంగమ్మకి చర్రున అరికాలినుంచి మండింది. ''ఇంకేమొస్తాడే మీ నాయిన సల్లగా కాపురాన్నంతా నా ఎదాన పారేసి యాడికో జారుకుండాడు.... ఇంక వాడు రాడే- రాడు. ఏ పురుగుల మందు తాగి యాడ సచ్చినాడో... లేదంటే అప్పులోళ్లనుంచి తప్పించుకొనేకి ఏ సన్యాసుల్లో కలిసినాడో- నాకి మాత్తరం తప్పక పాయే, ఈ పీకులాట. నీ సదువు చుట్టి సూరులో పెట్టు- అనసూయ దాని మాదిరి.'' విసుగుతో అంది రంగమ్మ- ఇంట్లోకి అడుగుపెడుతూ.

తల్లిగొంతులోంచి విసురుగా వచ్చిన ఆ మాటలు పసిమనసుని వణికించినాయి.

రాత్రి బాగా పొద్దుపోయింది... ఇంట్లో అందరూ మంచి నిద్రలో ఉన్నారు... జీరో బల్బు ఎర్రగా వెలుగుతూ ఉన్నది...

అయితే వరాలుకు మాత్రం కంటికి కునుకు రావడం లేదు. తండ్రి గురించే ఆలోచిస్తూ ఉన్నది. నాయినకి అప్పులు ఎక్కువ అయినాయి. అనసూయ వాళ్ల నాయిన మాదిరి తన తండ్రీ అప్పుల బాధ తట్టుకోలేక పురుగుల మందు తాగేస్తాడా! వద్దు... వద్దు.... నాయిన పురుగుల మందు తాగకూడదు. మరి నాయిన వస్తే అప్పులోళ్లు ఊరికే ఉంటారా? అందుకే నాయిన రాడు... ఇంక ఎప్పటికీ రాడు....

నేను ఏం చదివి ఏ లాభం...

టెంత్ పాసుకాలేను...

ఇంటర్ చేరలేను...

టీచరు ట్రెయినింగ్ చేయలేను...

టీచరు కాలేను...

అవును-ఇంక నేను టీచర్ని కాలేను..

నాయిన ఇంక రాడు... నా కింక చదువు లేదు....

చదువే లేనపుడు బతికి ఏం లాభం...

ఇట్లా తనలో తనే గొణుక్కుంటూ ఉంది వరాలు... అట్లా ఎంతసేపు ఉందో తేలీదు... ఉన్నట్టుండి టక్కున లేచి ఆ జీరో బల్బు వెలుతుర్లోనే నోటుపుస్తకంలోంచి ఒక తెల్ల కాగితాన్ని చించింది. అందులో ఆత్రంగా ఏదో రాస్తూ ఉంది.

*** ***

తెల్లారుతున్నట్టే రంగమ్మ పశువుల కొట్టంలోకి పోయింది. అక్కడ ఉన్న పెయిదూడ కింద పేడతీసి, కసవునూ కేందుకు.

కొట్టం దూలానికి చీరతో ఉరేసుకుని వేలాడుతూ ఉన్న వరాల్ని చూసి కేకపెట్టింది 'వరాలమ్మా!' అంటూ.

'నాయిన రాడు... నాకు చదువుకొనే అదృష్టం లేదు' అని రాసి ఉన్న పేపరు ఆ పిల్లకి కొంచెం దూరంలో పడి ఉంది.

## తోకచుక్క యాత్రా స్పెషల్

తోకచుక్క పుట్టిన సంవత్సరమే నేనూ పుట్టాను. తోకచుక్క పుట్టడం అరిష్టదాయకంఅంటారు.'అని శ్రీశ్రీ' తనపై తాను చమత్కరించుకునేవారు. తోక చుక్క ఉనికిని కనిపెట్టడం కూడా గొప్పగా భావించిన ప్రజలు ప్రతి 76 సంవత్సరాలకొకసారి కనిపించే అరుదైన తోకచుక్కను కనుక్కున్న హేలీ పేరునే దానికి పెట్టారు. ఎవరూ చెప్పకుండానే పాపం హేలీ కష్టపడి తోకచుక్కను కనుక్కుంటే అగ్రదేశాలన్నీ ఇతర తోకచుక్కల ఉనికిని కనిపెట్టాలని తెగ ఉబలాటపడిపోతున్నాయి. తోకచుక్క తోకలో ఏముందో తెలుసుకురమ్మని అమెరికా ప్రయోగించిన స్టార్‌డస్ట్ నౌక దాని తోకభాగంలోని ధూళి నమూనాలను మూటగట్టుకొని తిరుగుప్రయాణం కడితే ,దానికి పోటీగా యూరప్ ఏకంగా తోకచుక్క మీదికి దిగి అక్కడ కొద్దిరోజులు పరిశోధనలు చేసి సౌరకుటుంబం రహస్యాలను కనిపెట్టేందుకు 'రొసెట్టా' అనే నౌకను పంపింది. ఇంతకూ ఆ తోకచుక్క గారు మనకెంతదూరంలో ఉన్నారంటే 434 కోట్ల మైళ్లదూరం మాత్రమే. ఇంతసుదీర్ఘ ప్రయాణం సాగించాలంటే రొసెట్టాకు పదేళ్లకు పైగా పడుతుంది. ఇంధనం కవసరమయ్యే శక్తిని పొందాలంటే పాపం! రొసెట్టా భూమి, అంగారకుల చుట్టూ పదే పదే ప్రదక్షిణలు చెయ్యాల్సొస్తుందిట.అన్నట్టు ఈ యాత్రకయ్యే ఖర్చెంతో తెలుసా?సింపుల్‌గా 5400 కోట్లు మాత్రమే.!!

